
బేగంబజార్ నుంచి.. స్వాతంత్ర్య సమర యోధుడు రాంభాయ్ కుటుంబ సభ్యులు


గౌలిపురా మార్కెట్‌లో..


గుడిమల్కాపూర్ నుంచి..


నిమజ్జనానికి తరలిస్తున్న వాసు గ్రూప్ అధినేతలు బెజుగాం శ్రీనివాస్ (వాసు)గుప్తా, బెజుగాం రమేష్ గుప్తా


జాంబాగ్ అమర్‌నాథ్ రెసిడెన్సి గణేష్ శోభాయాత్రలో అచంట శశిరేఖ, అచంట రోషిణి, అనితా బట్టడ్, ఆశా అగర్వాల్, సంగీత కంకరియా

బైబై గణేశా..

గౌరీ తనయుడికి భక్తులు ఘన వీడ్కోలు పలికారు. 11 రోజులు పూజలందుకున్న ఏకదంతుడిని గంగమ్మ ఒడికి చేర్చారు. మేళతాళాలు, డప్పు చప్పుళ్లు, యువత కేరింతలతో సందడి చేశారు. శోభాయాత్ర ర్యాలీలు, స్వాగత వేదికల వద్దకు పలువురు రాజకీయ ప్రముఖులు విచ్చేసి గణనాథులను దర్శించుకున్నారు. శోభాయాత్రలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

– అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల బృందం


ధూల్‌పేట్ ఎస్‌ఎస్‌కే మహిళా మండలి గణేష్ శోభాయాత్రలో గీతా గోంగ్లె, సంయుక్త గోంగ్లె, దర్శిత, హరినాక్షి


తాళ్లగడ్డ మార్కండేయనగర్ నుంచి..


పురానాపూల్ వద్ద..


నిమజ్జనోత్సవంలో యువతీ, యువకుల నృత్యాలు


నిమజ్జనోత్సవానికి తరలివెళ్తున్న మాత మాణికేశ్వరి యూత్ అసోసియేషన్ వినాయకుడు


ఆసిఫ్‌నగర్ జగదంబా నగర్‌లో రూ.1.1 లక్షలకు లడ్డూను దక్కించుకున్న భాను అరవింద్ రాజు

ఎస్పార్టీ కాలనీలో రూ.45 వేలకు లడ్డూను దక్కించుకున్న దిలీప్ రామ్


జియాగూడలో.. వెంకటేష్, శేఖర్‌రెడ్డి, మంగి కిషోర్‌కుమార్


బీఆర్‌ఎస్ వేదికపై నరహరిచారి, శ్రీనివాస్ గుప్తా, నర్మద

నిమజ్జనోత్సవ ఊరేగింపులో దక్షిణ మండలం డీసీపీ స్నేహ మెహ్రాతో రాకేష్ తివారి


ధార్మిక ఉత్సవ సమితి వేదికపై కాంతిలాల్, శివకుమార్‌యాదవ్, వెంకటేష్ యాదవ్


గోల్కొండ నుంచి..


పూజల్లో గాజుల అంజయ్య


సునార్ గల్లి నవ యువక్ అసోసియేషన్ ఊరేగింపులో అభిషేక్ గౌడ్, రాజు, నక్క మహేందర్ గౌడ్


మట్టి గణపతి నిమజ్జనోత్సవంలో 108 కలశాలతో పూజలు నిర్వహిస్తున్న కాట రమేష్, గబ్బర్


ఆగాపురా నుంచి..గ్రేటర్ బీజేపీ నాయకులు గుర్రం కృష్ణస్వామి, గుర్రం రామస్వామి


అబిడ్స్ చర్మాస్ వద్ద..


వేడుకల్లో నాగ్‌నాథ్ మాశెట్టి


ధూల్‌పేట్‌లో.. బీజేపీ నేత కమల్‌సింగ్, బీఆర్‌ఎస్ నాయకులు పప్పుమాత్రేలు


ఎంజేమార్కెట్ చౌరస్తాలో..బెజిని శ్రీనివాస్, శివానంద్ రాం భాయ్ కుటుంబ సభ్యులు


భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో..

శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో ..


గోషామహల్‌లో..బీఆర్‌ఎస్ నాయకుడు ఆనంద్‌కుమార్ గౌడ్


అన్నదానంలో బీజేపీ నాయకులు మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ


ఆసిఫ్‌నగర్‌లో రూ.1.30 లక్షలకు లడ్డూ దక్కించుకున్న రామేశ్వర్ గౌడ్


లంగర్‌హౌస్‌లో రూ.4,21000కు దక్కించుకున్న బోగి శివ, భరత్ కిరణ్ బృందం


రూ.2.81 లక్షలకు లడ్డూను దక్కించుకున్న మురళీధర్ రెడ్డి, రాజేందర్‌రెడ్డి


దారుసలాం ఓంనగర్‌లో.. రూ.90 వేలకు కైవసం చేసుకున్న కోదాటి కిషోర్‌కుమార్, శివ బ్రదర్స్

రూ.55,555లకు లడ్డూ సొంతం చేసుకున్న పిల్లి శ్రీనివాస్ కుటుంబసభ్యులు


సబ్జిమండి వినాయక లడ్డూని రూ.2,16000కు దక్కించుకున్న రాకేష్


గౌలిగూడలో .. కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్


మాజీ కార్పొరేటర్ ఉదయ్‌కుమార్ నివాసం వద్ద .. రాహుల్‌దాస్ బాబా

ఘనంగా ప్రజాపాలన దినోత్సవం


జెండాను ఆవిష్కరిస్తున్న హెచ్చార్సీ ఉద్యోగులు

నివాళులర్పిస్తున్న రాష్ట్ర ఫిషర్‌మెన్ చైర్మన్ మెట్టు సాయికుమార్

సెట్విన్ శిక్షణ సంస్థ కార్యాలయంలో.. చైర్మన్ గిరిధర్ రెడ్డి, ఎండీ వేణుగోపాల్ రావు

కోఠి డీఎంహెచ్‌ఎస్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కమిషనర్ కర్ణన్


జాతీయ జెండాకు వందనం చేస్తున్న డాక్టర్ ఎస్‌ఎం.ముజీబ్ హుస్సేని

నాంపల్లి: ప్రజా పాలన దినోత్సవం వేడుకలను గృహకల్ప భవన సముదాయంలోని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మానవ హక్కుల కమిషన్ కార్యాలయం అధికారులు, ఉద్యోగులు జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు.

అఫ్జల్‌గంజ్: టీఎన్జీఓస్ భవన్‌లో టీఎన్జీఓస్ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్‌ఎం. ముజీబ్ హుస్సేని జాతీయ జెండాను ఎగరవేసి గౌరవ వందనం సమర్పించారు. తెలంగాణ రాష్ట్ర ఫిషర్‌మెన్ కమిటీ చైర్మన్ మెట్టు సాయి కుమార్ అమరవీరులకు నివాళులర్పించారు.

యాకుత్‌పురా: పురానీహవేలీలోని సెట్విన్ శిక్షణ సంస్థ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో సంస్థ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, ఎండీ వేణుగోపాల్ రావుతో కలిసి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

సుల్తాన్‌బజార్: కోఠి డీఎంహెచ్‌ఎస్‌లో కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆర్‌వీ కర్ణన్ జాతీయ పతాన్ని ఎగరవేశారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్‌కుమార్, డీఎంఈ డాక్టర్ వాణి, మామిడి ప్రభాకర్, కిరణ్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు


చార్మినార్ వద్ద పరిస్థితిని సమీక్షిస్తున్న టీఎస్‌ఎస్‌పీడీసీఎల్ దక్షిణ మండలం ఎస్ఈ సోమిరెడ్డి

చార్మినార్: పాతబస్తీలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా తగిన చర్యలు తీసుకున్నామని టీఎస్ఎస్‌పీడీసీఎల్ దక్షిణ మండలం ఎస్ఈ సోమిరెడ్డి అన్నారు. మంగళవారం పాతబస్తీలో జరిగిన సామూహిక వినాయక నిమజ్జనోత్సవాలను చార్మినార్ సీబీడీ ఏడీఈ కార్యాలయంలో సంబంధిత అధికారులతో కలిసి స్వయంగా పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ..బాలాపూర్ నుంచి కొనసాగే వినాయక నిమజ్జనోత్సవ ప్రధాన ఊరేగింపు సందర్భంగా 4 అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశామన్నారు. మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్లను అందుబాటులో ఉంచి సంబంధిత ఏడీఈ, ఏఈలను విధి నిర్వాహణలో ఉంచామన్నారు. టీఎస్ఎస్‌సీడీసీఎల్ దక్షిణ మండలం చార్మినార్ డీఈ లింగయ్య, డీఈలు రాజు, అబ్దుల్ కరీం, జీవి రమనారావు చార్మినార్ సీబీడీ ఏడీఈ అఫ్జల్ బాబా ఉన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి


కంచికామాక్షి మందిరంలో..

జియాగూడ: వడ్లబస్తీలోని కంచి కామాక్షి ఆలయంలో విశ్వకర్మ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కామాక్షి పీఠం నందికొండ పాపగ్ని వీరభోజన కనకాచార్యులు గురుస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం గొల్లపల్లి సదానంద్ చారి ఆధ్వర్యంలో జరుగగా గొల్లపల్లి నర్మదా, బి.నరహరిచారీ, శ్రీనివాస్‌చారి, రమణ, అనిత పాల్గొన్నారు.

బాలాపూర్ గణనాథుడిపై ప్రత్యేక దృష్టి


ఫలక్‌నుమాలో బాలాపూర్ గణనాథుడి ముందు బందోబస్తుగా వస్తున్న డీసీపీ స్నేహ మెహ్రా

చాంద్రాయణగుట్ట: బాలాపూర్ గణనాథుడిని ప్రణాళికబద్ధంగా పోలీసులు పాతబస్తీని దాటించారు. బాలాపూర్ నుంచి ఉదయం 11.30 గంటలకు బయల్దేరిన గణనాథుడిని 12.15 గంటల సమయంలో గుర్రం చెరువు కట్టపై సౌత్ ఈస్ట్ డీసీపీ కాంతిలాల్ పాటిల్, ఏసీపీ మనోజ్ కుమార్ ఘన స్వాగతం పలికి పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి బార్కాస్, కేశవగిరి, చాంద్రాయణగుట్టల మీదుగా భారీ బందోబస్తు నడుమ గణనాథుడిని తరలించారు. చాంద్రాయణగుట్ట నుంచి దక్షిణ మండలం డీసీపీ స్నేహ మెహ్రా, అదనపు డీసీపీ జహంగీర్‌ల పర్యవేక్షణలో ఫలక్‌నుమా రైల్వే బ్రిడ్జి, అలియాబాద్, లాల్‌దర్వాజా మోడ్, చార్మినార్, మదీనాల మీదుగా మధ్యాహ్నం 2.20 గంటలకు పాతబస్తీని దాటించారు.

ఎస్ఐఓ అంతర్జాతీయ విద్యా సదస్సు



మాట్లాడుతున్న ఎస్ఐఓ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ హాఫీజ్

చార్మినార్: సమాజంలో ముస్లింలలో శాస్త్రీయ చైతన్యాన్ని పెంచి సామూహిక పోరాటానికి మార్గదర్శకతను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ (ఎస్ఐఓ) రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ హాఫీజ్ అన్నారు. ముస్లిం రాజకీయాలను తిరిగి ఊహించుకోవడం పేరుతో ఎస్ఐఓ పాతబస్తీలో అంతర్జాతీయ విద్యా సదస్సు జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ మేధావులు ఏకమై ముస్లింలకు రాజకీయాల్లో మరింత అవకాశాలు కలిగే విధంగా మార్గదర్శకాలను రూపొందించి అవగాహన కల్పిస్తే..ఆశించిన ఫలితాలొస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌పీఎస్సీ బోర్డు సభ్యులు ప్రముఖ ప్రొఫెసర్ అమీర్ ఉల్లా ఖాన్, టర్కీలోని ఇబ్నా హల్దున్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ ఇర్ఫాన్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

విశిష్ట సేవలందించిన ఇంజినీర్లకు సత్కారం



చార్మినార్: సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాల్లో ఉత్తమ ప్రతిభను కనబరుస్తు దేశాభివృద్ధికి పాటుపడాలని లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ రాయల్ డిస్ట్రిక్ట్ చైర్మన్ ఆకుల రవీందర్‌రావు అన్నారు. కంప్యూటర్ రంగంలో 25 ఏళ్లుగా అనేక సేవలందించిన ఛత్రినాకకు చెందిన ప్రొఫెసర్ మేడిశెట్టి నాగరత్న, జేఎన్‌టీయూ ప్రొఫెసర్ డాక్టర్ పుప్పాల అనీల్‌కుమార్ దంపతులతో పాటు పి.పరమేశ్వర్ రావు దంపతులకు జాతీయ ఇంజినీర్స్ దినోత్సవం సందర్భంగా ఆయన శాలువా కప్పి మెమెంటో అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య చూపిన మార్గంలో విద్యార్థులు నడవాలన్నారు. లైన్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్ రాయల్ అధ్యక్షులు వాయిల శ్రీనివాస్ రావు తదితరులు వారికి శుభాకాంక్షలు తెలిపారు.